# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.07.12.2024.

**సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ జరగకుండా నిరోధించిన బ్యాంకు అధికారి మరియు సిబ్బందిని సత్కరించిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్ గారు**

సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్.,గారి స్వీయ పర్యవేక్షణలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలను అరికట్టి ప్రజలందరిని సైబర్ సిటిజన్స్ గా తయారు చేయాలనే లక్ష్యంతో బృహత్తర ప్రణాలికను సిద్ధం చేయడం జరిగింది.

దీనిలో బాగంగా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నందు కమీషనరేట్ పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి సైబర్ నేరగాళ్లు "డిజిటల్ అరెస్ట్" పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కస్టమర్లను భయబ్రాంతులకు గురి చేసి వారు మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రేమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారు. ఆపరాద రుసుము చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకు కు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రల కరెంటు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయాలనీ బాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందర్భాలలో బ్యాంకు వారు పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలి వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీస్ వారికి తెలియజేసినప్పుడు ఇటువంటి నేరాలను నిరోధించడానికి అవకాశం ఉంటుంది. కావున ఈ విషయం లో బ్యాంకర్స్ సహకారం అవసరం అని తెలియజేయడం జరిగింది.

**ఎవరైనా కస్టమర్స్ కంగారుగా వచ్చి అధిక మొత్తంలో ట్రాన్స్ఫర్ చేయు సమయంలో వారిని బ్యాంకు మేనేజర్లు అడగాల్సిన ముఖ్య ప్రశ్నలు**

**ఈ లావాదేవీ వ్యక్తిని మీరు వ్యక్తిగతంగా తెలుసా?**

**డిజిటల్ అరెస్ట్ పేరుతో డబ్బు బదిలీ చేయమని ఒత్తిడి చేశారా?**

**సీబీఐ, కస్టమ్స్, పోలీస్ పేరుతో వీడియో కాల్ వచ్చిందా? అని వారిని పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలిలో ప్రశ్నలను అడగాలని సూచించారు.**

**ఈ క్రమంలో బ్యాంకు అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేయడం జరిగింది.**

* అనుమానాస్పద లావాదేవీలను నిలిపి పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వండి.

* బెదిరింపులకు గురైన కస్టమర్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయించండి.

• 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ కు కాల్ చేయమని సూచించండి.

* కస్టమర్‌ను సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని కోరండి. అంటూ ఒక ప్రశ్నవలిని అందించడం జరిగింది.

ఈ నేపథ్యంలో నిన్న అనగా ది. 06.12.2024 తేదీన ఒక వ్యక్తి కంగారుగా గవర్నర్ పేట బ్రాంచ్, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు కు వెళ్లి తన సేవింగ్స్ ఖాతా నుండి డబ్బులను వేరొకరి కరెంటు అకౌంట్ కు తరలించాలని బ్యాంకు అధికారులను కోరగా వారు వెంటనే సదరు బ్రాంచ్ సిబ్బంది ఆంజనేయులు మరియు భాను  అను సిబ్బందికి అనుమానం వచ్చి సదరు వ్యక్తిని కూర్చొ పెట్టి బ్యాంకు మేనేజర్ అయిన సూర్యనారాయణ గారికి విషయం తెలియజేయగా వారు సదరు వ్యక్తికి పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలిని చదివి వినిపించగా వెంటనే సదరు వ్యక్తి మోసపోతున్నాను అని గ్రహించి తన అకౌంట్ ను బ్లాక్ చేసుకుని సైబర్ క్రైమ్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ రోజు పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు బ్యాంకు అధికారులు సత్వరమే స్పందించి ఒక నేరం జరుగకుండా చేసిన  గవర్నర్ పేట బ్రాంచ్ సూర్యనారాయణ గారిని, బ్యాంకు సిబ్బంది ఆంజనేయులు గారిని మరియు భాను గార్లను  పోలీస్ కమిషనర్ గారు శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్. గారు  సత్కరించి  అభినందనలు తెలియజేసినారు.

ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ.... సైబర్ నేరాలు జరగకుండా ఉండాలంటే బ్యాంక్ అధికారుల సహకారం ఎంతో అవసరం అని, ఈ విధంగా ప్రతి బ్యాంకు అధికారి తన బ్యాంకు కంగారుగా వచ్చిన వ్యక్తులు తమ ఖాతాల నుండి వేరొకరి కరెంటు ఖాతాలకు అధిక మొత్తంలో డబ్బులు పంపిస్తున్న సమయంలో పోలీసు వారిచ్చిన ప్రశ్నావళిని చదివి వినిపించడం ద్వారా సైబర్ నేరాలు నరికట్టవచ్చని, ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు అందరూ  బాగస్వాములు కావాలని, భవిష్యత్తులో మరెవ్వరూ ఇలా మోసపోకుండా  బ్యాంకు అధికారులు అందరూ పైన తెలిపిన విధంగా పోలీస్ వారితో సమన్వయంగా ఉంటూ ఇటువంటి సైబర్ నేరాలు జరుగకుండా పాటుపడాలని కోరినారు.

**ప్రజలకు అవగాహన సూచనలు:**

• ప్రభుత్వ సంస్థలు వీడియో కాల్స్ లేదా మెసేజ్ లు ద్వారా అరెస్టులు చేయవు.

•OTPలు లేదా బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు.

* తెలియని లావాదేవీలు చేయకుండా జాగ్రత్తగా ఉండండి.

•బ్యాంకులు, ప్రజల సహకారం ద్వారా డిజిటల్ అరెస్ట్ మోసాలను నిరోధించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మీ బ్యాంకు మరియు వ్యక్తిగత వివరాలను తెలియని వారు ఎవరితోనూ పంచుకోకండి అని విజ్ఞప్తి చేశారు.

ఎవరికైనా డిజిటల్ అరెస్టు చేశామని, నీ పేరు మీద నిషేధిత పదార్థాలు కొరియర్ చేశారని మీరు వెంటనే డబ్బులు కట్టాలని బెదిరించినచో వెంటనే కంగారు పడకుండా సదరు విషయమై మీ దగ్గరలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది.

@@@@